జనారణ్యంలోనే పులి

పోలవరం ముంపు గ్రామాల్లో సంచారం

- 10 రోజులుగా అక్కడే మకాం
- బిక్కుబిక్కుమంటూ జనం
- పులిని పట్టుకోవాలని డిమాండ్
- అటవీ అధికారుల నిఘా

దేవీపట్నం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఇంకా పులి చిక్కలేదు..అధికారులను ముప్పు తిప్పలు పెడుతూనే ఉంది. పోలవరం జిల్లా దేవీపట్నం మండలం ఆటవీ ప్రాంతంలో డ్రోన్ కెమెరా ద్వారా పెద్దపులి కదలికలను అటవీ అధికారు లు గమనిస్తున్నారు.పులి ప్రస్తుతం ముంపు గ్రామాలైన చిన్నరమణయ్యపేట, సీతారాం గ్రామాల సమీపంలో కొండపై సంచ రిస్తున్నట్లు రంపచోడవరం డీఎఫ్ఓ రామచం ద్రరావు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా పులి గ్రామాల వైపు వెళ్లకుండా ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నామన్నారు. శనివారం చినరమ ణయ్యపేట గ్రామంలో ఆవును చంపి తిన్నట్టు తెలిపారు.ఈ నెల 3వ తేదీన గంగంపాలెం గ్రామంలో 12 ఆవు దూడలు, రెండు గేదె దూడలను చంపింది. పులిని బందించేందుకు ఆటవీ శాఖ, హామహన్, బెంగళూరు నుంచి ప్రత్యేక బృందాలు రాత్రి, పగలు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నాయి. సుమారు మూడు నెలల కిందట తూర్పు గోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురంలో మళ్ళీ ఇంజక్షన్ ఇచ్చి బం, దించి నిశాఖపట్నంలో జూకి తరలించారు. అక్కడి నుంచి రంపచోడవరం వద్ద రిజర్వు ఫారెస్ట్‌లో వదిలారు. అయితే పులి మళ్లీ తన దిశ మార్చుకుని తిరుగుతూనే ఉంది. ఎట్టకేలకు గత 10 రోజులుగా దేవీప ట్నం మండలంలో మకాం వేసింది.అక్కడి నుంచి ఎటు వస్తుందోనని సమీప గ్రామాల ప్రజలు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. అయితే ఆటవీ అధికారులు మాత్రం ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పులి పట్టుకునేందుకు సన్నద్ధమ వుతున్నారు. గతంలో ఎలా పట్టుకు న్నారో ఇప్పుడు కూడా పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి బందించడానికి చూస్తున్నారు. అయితే పులి ఆటవీ ప్రాంతానికి సమీపంలో ఉండ డంతో ఇంజక్షన్ ఇచ్చి బందించడం చిలకాక పోవచ్చనేది నివుణుల వాదన.ప్రజలు మాత్రం పులిని ఎలాగైనా పట్టుకోవాలని కోరుకున్నారు.



పాపం..ఎక్కడుందో!

వారం దాటినా రెండేళ్ల చిన్నారి ఆచూకీ కానరాలేదు.. ఏమైందో పాపం.. ఎక్కడుందో తెలియడంలేదు.. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. చిన్నారిని కనిపెట్టేందుకు అటూ పోలీస్ యంత్రాంగం పెద్ద ఎత్తున రంగంలోకి దిగింది. అయినా ఎక్కడా చిన్న క్లూ కూడా చిక్కలేదు. అయితే పాపం కిడుంబం నివాసం ఉండేది అటవీ ప్రాంతం కావడంతో జంతువులు ఏమైనా చేశాయా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

7

డిప్యూటీ సీఎం పవన్ ఆరా

తుని రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం చేపడుతున్న గాలింపు చర్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి ఆరా తీశారు. కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి కేసు పురోగతిని తెలుసుకున్నారు. పోలీస్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో పాటు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.గాలింపు విస్తరించేందుకు ఆంధ్రా నైట్ హాక్స్, బేస్ క్యాంప్ హాక్స్, గుణపుల సహకారాన్ని తీసుకోవాలని అతే కంచాలు.ఎస్సీ రాహుల్ మీనా మాట్లాడుతూ ఎక్కడా చిన్న క్లూ కూడా చిక్కలేదు. అయితే పాపం కిడుంబం నివాసం సహాయంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, చిన్నారి నివాసం సమీపంలోని 38 సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించినట్టు వెల్లడించారు.

ఉన్న ఒక్క ఆశ చచ్చిపోయింది.. రెండేళ్ల చిన్నారి అదృశ్యం ఘటనలో వారి పెంపుడు కుక్క కీలకంగా మారింది.. అది దారి చూపుతుం దని అంతా ఆశించారు. అయితే అనుకోని విధంగా శవివారం మృతిచెందింది. దీంతో ఉన్న ఒక్క ఆశ చచ్చిపోయింది.

చచ్చిపోయిన ఆశ!

చచ్చిపోయిన పెంపుడు కుక్క

బడి బస్.. ఫిట్‌లెస్!

అమలాపురం నల్ల వంతెన వద్ద ఓ ప్రైవేటు పాఠశాల స్కూల్ బస్సు అత్యవసర ద్వారాం ఊడిపోయింది. విద్యార్థులు కేకలు వేయ డంతో డ్రైవర్ వెంటనే బాహా నాన్ని నిలిపివేయడంతో పెనుప్రమాదమే తప్పింది. ఆ సమ యంలో బస్సులో 14 మంది ఉన్నారు. శుక్రవారం జరిగిన ఈ సంఘటన ప్రైవేటు స్కూలు బస్సుల భద్రతతో డొల్ల తనాన్ని బయటపెట్టింది. స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. సుమారు నెలన్నర రోజుల సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలి రోజే ఈ ప్రమాదకర సన్నివేశం ఎదురైనందుగానే.. మిగిలిన రోజులలో ఎలా ఉంటుందోనన్న ఆందోళన తల్లిదండ్రుల్లో మొదలైంది. ఫిటనెస్ సర్టిఫికెట్ ఉంటేనే గానీ రోడ్డె క్కుతాడనుగ రవాణా అధికారులు ఎద పదే హెచ్చరించినా..వారి ఆదేశాలు బేఖాతరు చేస్తూ ఈ దోరు ఉండిన బస్సులో విద్యార్థులను తరలించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాకినాడలో స్కూల్ బస్‌లు తనిఖీ చేస్తున్న ఆర్‌టీవో

బస్సు బాగుందా? లేదా?

- ఏటీఎస్ సెంటర్లు ఫిట్‌నెస్ హుకక్కి
- చేతులెత్తేస్తోన్న ఆర్‌టీవోలు
- ఉమ్మడి జిల్లాలో 4 వేల బస్‌లు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- అమలాపురం ఘటనతో ఆందోళన

(రాజమహేంద్రవరం/కాకినాడ/ముమ్మిడివరం-ఆంధ్రజ్యోతి)

బడి గంట మోగింది. విద్యార్థులు శుక్రవారం నుంచే బడిబాటపట్టారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు బస్సుల్లోనే బడికి వెళ్లారు. ఆ బడి బస్సులన్నీ ఫిట్‌గా ఉన్నాయా? అంటే సమా ధానం తప్పనే చెప్పలేని దుస్థితి ఉంది. విద్యార్థులను ఎక్కించుకొనే బస్సు ల విషయంలో అత్యంత అవసరత ఉన్న సాచురస్ట్ ప్రమోటర (ఏటీసీ/ఎఫ్‌సీ/బ్రేక్) డొడ్డెదారిన జరుగు తోందనే విమర్శలున్నా యి. ఇటు ఆటోమేటిక్ టెస్టింగ్ కేంద్రాల నిర్వాకం, అటు రవాణా అధికారుల అలసత్వం కలిసి విద్యార్థుల పాలిట శాపంగా మారితే ఎవరు బాధ్యులనే ప్రశ్న తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతోంది.

ఉమ్మడి జిల్లాలో 4000

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అధికారికంగా 4 వేల వరకూ స్కూల్ బస్సులు ఉన్నాయి.కాకినాడ జిల్లాలో 1685, టీఆర్ ఎండీయూ కోనసీమ జిల్లాలో 784, తూర్పుగోదావరి జిల్లాలో 1200 బస్‌లు ఉన్నట్లు సమాచారం. అనధికారికంగా ఏటీలెక్క మరో వెయ్యికి పైగా ఉంటుంది. ఏటీలో ఎన్ని బస్సులు ఫిట్‌గా ఉన్నాయో రవాణా అధికా రుల దృష్టిలో లేదు. తనిఖీల సమయంలో వాహనదారులు చూపిం చే ఎఫ్‌సీ సర్టిఫికెట్‌నే చూసి తృప్తి పొందడం తప్ప రవాణా అధికా రులు చేసేదేమీ ఉండడం లేదు. కొందరు ఒకటి రెండు బస్సులకు ఫిటనెస్ తీసుకొని మిగతా వాటిని ఎఫ్‌సీ లేకుండా తిప్పేస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. అయినా ప్రస్తుతం రవాణా శాఖాధికారులు కళ్లప్పగించి చూడడం తప్ప ఏం చేయలేకపోతున్నారు.

వైసీపీ నిర్వాకం

రవాణా శాఖ ఏర్పాటు నుంచి.. అంటే ఎన్నో ఏళ్లగా స్కూల్ బస్సులకు రవాణా శాఖే ఫిటనెస్ సర్టిఫికెట్ జారీ చేస్తోంది. వాహనాన్ని రవాణా అధికారులు నిబంధనల ప్రకారం తనిఖీ చేసి.. ఒక వేళ ఏవైనా మరమ్మతులు ఉంటే అవి సరి చేయించుకున్న తర్వాత ప్రమాణపత్రం జారీ చేసేవారు. వైసీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని నిర్వీర్యం చేసింది. శిక్షణ పొందిన అధికారులను కాదని ఫిటనెస్ జారీని పూర్తిగా ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. ఏటీఎస్ అంటే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్. ఫిటనెస్ పరీక్షలను మెషీన్ ద్వారా నిర్వహించే విధానం. ఈ పరీక్షలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కోసారి వాహన నం బాగున్నా.. బాగాలేనట్టుగా.. బాగోలేని వాహనాలను బాగున్నట్టుగా ఈ యంత్రాలు చూపిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఈ ఏటీఎస్ సెంటర్లను జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లోని కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురంలలో ఉన్న ఈ ఏటీఎస్ సెంటర్లలో నిత్యం వందలాది వాహనాలకు ఫిటనెస్ పరీక్షలు నిర్వ హించి, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంటారు.దానినే ప్రస్తుత ప్రభుత్వం కొన సాగిస్తోంది. ఫిటనెస్ విషయంలో ఆటోమెటిక్ టెస్టింగ్ సంస్థలే పూర్తి రాజ్యం.. దానిలోకి ఆర్టీవోకి ఎక్కే అధికారం లేదట. పాఠశాలలు తెరవడానికి కొద్ది రోజుల ముందే ఆర్టీవో అధికారులు స్కూలు బస్సులను తనిఖీలు చేశారు. అయితే ఆటోమెటిక్ టెస్టింగ్ కేంద్రాల్లో ఈ తనిఖీలతో ఎలాంటి సంబంధం లేకుండానే ఎఫ్‌సీ హుద్దావరం మరో చిచ్ర ం. చట్ట ప్రకారం సుమారు 54 రకాల నిబంధన లను ఫిటనెసకు తనిఖీ చేయాల్సి ఉంటుంది. వాటిని కూడా అనధికారికంగా కుదించేసినట్టు పరిస్థితులు చెబుతున్నాయి.

అమలాపురంలో ఊడిన ప్రైవేట్ స్కూల్ బస్ అత్యవసర ద్వారం

600 బస్‌లకు నోటీసులు

స్కూలు బస్సుల విషయంలో కఠి నంగా వ్యవహరిస్తున్నాం.ఇప్పటికే 600 బస్సులకు నోటీసులిచ్చాం. నిబంధ నలు పాటించకపోతే బస్సులను సీజ్ చేస్తాం. పిల్లలను ఉదయం స్కూల్ బస్సు ఎక్కిం చడం, సాయంత్రం దింపి ఇంటికి తీసుకెళ్లడం ఒకటే తల్లిదండ్రుల బాధ్యత అనుకుంటే పొరబాటే. పిల్లలు ప్రయాణించే బస్సు డ్రైవర, కండక్టర పరిస్థితులు గమనిస్తుండాలి.

- కె.శ్రీధర్, డీటీసీ, కాకినాడ జిల్లా

ఫిటనెస్ లేకపోతే సీజ్..

పాఠశాలలు, కళాశాల లు విద్యార్థులను చక్ర లించే వాహనాలు తప్పనిసరిగా ఫిటనెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీ సుకుంటాం. స్కూల్ బ్రైస్ లేని వారిపై ఫిటనెస్ లేని బస్సులను సీజ్ చేస్తాం. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్నాయి...

- దేవకెట్టి శ్రీనివాస్, డీటీసీ, కోనసీమ

పాపికొండల.. ఆందోళన యాత్ర

పాపికొండలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బోట్లు(ఫైల్)

- గోదావరిలో ఆగిపోకున్న బోట్లు
- వారానికో బోటులో లోపం
- ఆందోళన పడుతున్న యాత్రికులు
- స్పందించిన పోలవరం కలెక్టర్
- విహారయాత్రకు తాత్కాలిక బ్రేక్

దేవీపట్నం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : కచ్చులూరు మరణ మరలిపోయినట్టున్నా రు.. మళ్లీ అధికారుల్లో ఆందోళన కనిపి స్తోంది. నిర్వాహకుల్లో నిర్లక్ష్యం తాండవి స్తోంది. సరదాగా విహారయాత్రకు వెళ్లిన వా రిలో భయాందోళన కనిపిస్తోంది. ఎందుకంటే ఇటీవల వారానికి ఒక బోటు సాంకేతిక లో పాలతో గోదావరి మధ్యలో నిలిచిపోతున్నా యి. దీంతో ఆనందంగా విహారిద్దామని పిక్నిక్‌కు వెళ్లిన యాత్రికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గోదావరిలో బోటు నిలి చిందా పై ప్రాణాలుపైనే పోతున్నాయి. ఇంగో గోదావరి నదిలో దేవీపట్నం గ్రామ సమీపంలో పాపికొండలు విహారయాత్రకు 89 పర్యాటకులతో వెళ్తున్న పర్యాటక బోటు గోదావరి మధ్యలో నిలిచిపోయింది. దీనిపై సమాచారం అందిందో ఏమో కానీ పోలవ రం జిల్లా కలెక్టర్ మనీషకుమార్ సుంచింత రుగోదావరి నదిలో నడుస్తున్న అన్ని పర్యా టక బోట్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, పర్యాటక, నుత్యశాఖ ఇతర అధికారుల బృందం నిన్నే దిక ఆకారంగా అన్ని భద్రత ప్రమాణాలు పాటిస్తున్నట్టు నిర్ధారణ అయిన అనంతరం బోట్లకు అనుమతివ్వాలని.తనిఖీలు పూర్త య్యే వరకు గోదావరిలో పర్యాటక బోట్లు నడపరానని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో పాపికొండల పర్యాటక బోట్లు రాకపోతాలు తా త్కాలికంగా నిలిపివేస్తున్నట్టు రంపచోడవ రం ఆర్డీవో కె.సౌజన్యా శనివారం తెలిపారు. పచ్చదాలు ధగ్గరవడుతున్న క్రమంలో బోట్లు లో లోపాలపై దృష్టి సారించాల్సి ఉంది.

- వారానికో బోటులో లోపం
- అందోళన పడుతున్న యాత్రికులు
- స్పందించిన పోలవరం కలెక్టర్
- విహారయాత్రకు తాత్కాలిక బ్రేక్

పెరవలిలో వాన

కురిసింది వాన..

రామమహేంద్రవరం సిటీ, జూన్13(ఆంధ్రజ్యోతి) : ఎట్టకేలకు వరుణుడు కరుణించాడు. జనం ఉపిరిపీల్చుకు న్నారు. జిల్లావ్యాప్తంగా 18 మండలాల్లో శనివారం 100.2 మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పెరవలిలో 31.4 మి.మీ., అత్యల్పంగా రామమహేం ద్రవరం రూరల్‌లో 0.4 మి.మీ వర్షం కురిసింది. రామమహేంద్రవరం, రాజాన గరం, మండపేట, గోపాలపురం మండ లాల్లో చిరుకుల్లు జడపడ్డు. ఉండ్రాజవ రంలో 9.8 మి.మీ., సల్లజర్ల 9.0, చాగ ల్లు 6.6, నీతానగరం 5.8, కపిలేశ్వరపు రం 5.6, దేవరపల్లి 5.2, రంగంపేట 5.0, అనపర్తి 4.2, రాయవరం 4.2, నిడదవో లు 4.2, పిళ్ళంపేట 2.2 , తాళ్ళపూడి 2.2, కొవ్వూరు 2.0, గోకవరంలో 1.0, క డియం 0.8, కోరుకొండ 0.6 మి.మీ వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా సగ టున 4.6 శాతం వర్షం కురిసింది.

కొత్తగా రెండు రైతు బజార్లు

నిర్మాణంలో ధవళేశ్వరం రైతు బజార్

వడ్డీలపేట, ధవళేశ్వరంలో ఏర్పాటుకు సన్నాహాలు

రామమహేంద్రవరం అర్బన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వంలో బడేళ్ల ఎదురుచూపులే.ఒక్క రైతు బజార్ ఏర్పాటు చేయలేదు. కూటమి ప్రభు త్వంలో రైతు బజార్ ఏర్పాటు నిమిత్తం నిర్మించిన భవనాల పనులు రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపివేశారు. అయి తే కూటమి ప్రభుత్వం వచ్చిందో మళ్లీ రైతు బజార్లపై దృష్టి పెట్టింది. రామమ హేంద్రవరం పేపర్‌మిల్లు సమీపంలోని వడ్లీలపేట, ధవళేశ్వరం ప్రాంతాల్లో కొత్త గా నిర్మిస్తున్న రెండు రైతు బజార్లు త్వర లో వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. ఒక్కోటి రూ.45 లక్షలతో ఏఎంసీ నిధులతో నిర్మిస్తున్నారు. ధవళే శ్వరంలోని రైతుబజార్ నిర్మాణ పనులు దాదాపుగా ముగుంపు దశకు చేరుకున్నా యి. చుట్టూ ప్రహరీగోడ నిర్మిచాల్సి ఉం ది. కొద్దిరోజుల్లోనే ఈ పనులు పూర్తవుతా యని. ప్రారంభోత్సవానికి నిర్ణయ చేస్తు న్నామని మార్కెటింగ్‌శాఖ అధికారులు చెబుతున్నారు. రామమహేంద్రవరం వడ్లీ లపేట కాలనీలోని రైతు బజార్ పనులు వేగంగా జరుగుతున్నాయి. మరో నెల, రెండు నెలల్లో మొత్తం పనులు పూర్తి కా నున్నాయి. ఐహరంగ మార్కెట్లో దగ్గర కొన పోవడంతో అధికారులు దాన్ని తాత్కాలి కంగా మూసివేశారు. ధవళేశ్వరం, వడ్లీల పేట ఏరియాలో కొత్త రైతుబజార్లు అం దుబాటులోకి వస్తే మొత్తం రైతుబజార్ల సంఖ్య 12కు చేరుతుంది. కొత్త రైతుబజా ర్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతు న్నాయని, త్వరలోనే అందుబాటులోకి తీ సుకొస్తామని మార్కెటింగ్ జిల్లా అధికారి సుసీల్ వినయ్ తెలిపారు.

రెండు నెలల కిందట వివాహిత మృతి... పట్టించిన వాయిస్ మెసేజ్‌లు?

బోడసుకుర్రులో భార్యను చంపిన భర్త

7

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ట్రస్ట్డ్ ఆస్ట్రల్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి సంప్రదింపులు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (డిప్టీ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378

ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆన్లైన్ తనిఖీ కోడ్: 96669 09050.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు సెంట్రలైజ్డ్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎక్స్ట్రా & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని బ్యాంకులకు కనుకూలేన స్థిరాస్తుల అమ్మకం)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద తెలిపిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు హామీదారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు చెల్లించడానికి దిగువన తెలిపిన తనఖా ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "పట్టుడి ఎలా ఉన్నదో అట్లనే" మరియు "అక్కడ ఏమున్నదో అట్లే" పద్ధతి ప్రకారం విక్రయించబడుతుంది సాధారణ ప్రజలకు ఇందుమూలాన్నా తెలియజేయడమేమంటే మరియు మరియు మీ సమాచారమే.

ఖాతాదారుల పేరు: 1) శ్రీమతి పుష్పల సంధ్యా రాణి, భర్త : శ్రీ ఏ. తన రోడు రాజా, దోర్ నెం.1-158, H1-153, మేనూరు పీఠి, కాకేరు గ్రామం, రాజానగర్, తూర్పు గోదావరి జిల్లా-533105. మరియు రుణగ్రహీత : అంబల్లిలు నిలయం, డి నెం.1-153/2 మరియు 1-153/3, పిఠిగోగుళ్ళు, దేవాంగుల పీఠి, కాకేరు గ్రామం, రాజమండ్రి రూరల్ & మండలం, తూర్పుగోదావరి జిల్లా-533105. 2) శ్రీ పుష్పల తన రోడు రాజా, అంబల్లిలు నిలయం, డి. నెం.1-152/3, దేవాంగుల పీఠి, కాకేరు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533105. మరియు రుణదాత : అంబల్లిలు నిలయం, డి నెం. 1-153/2 మరియు 1-153/3, పిఠిగోగుళ్ళు, దేవాంగుల పీఠి, కాకేరు గ్రామం, రాజమండ్రి రూరల్ & మండలం, తూర్పుగోదావరి జిల్లా-533105.

మొదటి నోటీసు తేదీ: 21.09.2021, మొదటి నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేదీ.21.09.2021 నాటికి రూ.42,14,436/- ప్రస్తుత బకాయి మొత్తం: తేదీ. 09.06.2026 నాటికి రూ.68,44,435.72/- + తేదీ.10.06.2026 నుండి వర్తించే అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (ముగుసిపో బకాయి మొత్తంలోనిది తగిలాగే).

స్థిరాస్తి వివరములు

శ్రీమతి పుష్పల సంధ్యా రాణి, భర్త : తన రోడు రాజా కాకేరి మెయిన్ తణకు : బకాయి నెం.1 : శ్రీమతి పుష్పల సంధ్యా రాణి, భర్త : శ్రీ తన రోడు రాజా గారు తనఖా ఇంటిపేర్ పైన్ డిస్ట్రిక్ట్ సబ్ రిజిస్ట్రార్ నెం.6826/2018, తేదీ.22-11-2018, పేజీలోపల, పిఠిగోగుళ్ళు: తూర్పు గోదావరి జిల్లా, పిఠిగోగుళ్ళు ఎన్‌కాలేట్, రాజమండ్రి రూరల్ & మండలం, కాకేరు గ్రామం, పిఠిగోగుళ్ళు వద్ద గల జిరాయితీ మెట్ట ఆర్.ఎస్. నెం.238/1 నందు మిస్తీర్ 105 చదరపుటలోని భూమిని. దాక్యుమెంట్ నెం.6826/2018, తేదీ.22-11-2018 ప్రకారం శ్రీమతి పుష్పల సంధ్యా రాణి గారి పేరున గలదు. సరిహద్దులు: తూర్పు: రాజ పీఠి 35', దక్షిణం: ఇతరులు యొక్క ఖాళీ స్థలం 27', పడమర: నడక రాని 35', ఉత్తరం: బుర్రా ప్రకాశం గారి మిగిలా స్థలం 27'. బకాయి నెం.2 : తూర్పు గోదావరి జిల్లా, పిఠిగోగుళ్ళు ఎన్‌కాలేట్, రాజమండ్రి రూరల్ & మండలం, కాకేరు గ్రామం, పిఠిగోగుళ్ళు వద్ద గల జిరాయితీ మెట్ట ఆర్.ఎస్ నెం.238/1 నందు మిస్తీర్ 82 చదరపుటలోని భూమి. దాక్యుమెంట్ నెం. 6826/2018, తేదీ.22-11-2018 ప్రకారం శ్రీమతి పుష్పల సంధ్యా రాణి గారి పేరున గలదు. సరిహద్దులు: తూర్పు: నడక రాని 30', దక్షిణం: ఇతరులు యొక్క ఖాళీ స్థలం 24' 06", పడమర: సోమిన నాగేశ్వర రావు గారి ఖాళీ స్థలం 30', ఉత్తరం: జక్కాల నూర్నా రావు గారి మిస్తిరి గోడ 24' 06".

బకాయి నెం.1 & 2 కలిపి మొత్తం విస్తీర్ణం 187 చదరపుటలు : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ & మండలం, కాకేరు గ్రామం, పిఠిగోగుళ్ళు ఎన్‌కాలేట్, వద్ద గల జిరాయితీ మెట్ట ఆర్.ఎస్ నెం.238/1 నందు మొత్తం విస్తీర్ణం 187 చదరపుటలోని భూమిలో రి నెలలు. 1-153/2, 1-153/3 కలిగిన ఆరేసిని గ్రౌండ్, మెజర్ & రెండవ అంతస్తులో ఉన్న రెసిడెన్షియల్ భవనం దాక్యుమెంట్ నెం.6826/2018, తేదీ.22-11-2018 ప్రకారం శ్రీమతి పుష్పల సంధ్యా రాణి గారి పేరున గలదు.

తెలిసిన అంచనాలములు:

DRT విశాఖపట్నంలో ఒరిగో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 16.07.2025 తేదీన 397/2025 దాఖలా SA లిమిటెడ్ చేసింది. అయితే, ఎటువంటి స్టే లేదు.

రిజర్వు ధర : రూ.68,22,000/- ధరావతు : రూ.6,82,200/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేది: 03-07-2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: తేది 15-06-2026 నుండి తేది 02-07-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమం నిబంధనలు :

(1) అమ్మకము గురించి సమగ్రమైన వివరాలు నిబంధనలు కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అంగారక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సెర్చిలో www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును చదివి తెలుసుకోగలరు. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎంసీఎస్ అంబడన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు లోగో ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com సంప్రదించండి.

(2) తక్కువ రిజర్వ్‌డ్ ధర చెల్లించబడిన మరియు స్టాంపు డ్యూటీలు / బదిలీ స్టాంపు డ్యూటీలు / రుసుము పూర్తిగా చెల్లించబడినవి మరియు చట్ట పరమైన / నాన్ స్టాట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, స్థిరాస్తి పరిధిలో కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: బకాస్తే గల వ్యక్తులు ఇ. మేల్ కేటగిరీ PSB Alliance యొక్క పోర్టల్‌లో https://baanknet.com సంప్ర శ్రీ. పీకే ఎం.ఎస్.సి (Pro- Bid EMD) ఖాతా తెరవగలరు.

గమనిక-2: బకాయిపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (పాతిక లక్షల రూపాయలు) మరియు అంతకంటే పెద్ద ఉన్న దేనికి మరియు పెట్టుబడి పన్ను TDS @ 1% వర్తిస్తుంది. కాపుగ సక్రియత్వ పిదుగు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను సిస్టెమ్‌లో మెట్టి పాన్ నెం. 16-వి కింద జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికేట్ బ్యాంక్ వారికి సమర్పించవలెను. (ధృవపత్రం భౌతిక కాపులా కేవలం స్థిరాస్తి హామీగా పరిగణన).

తేదీ: 09.06.2026. ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రమాదాల నివారణకో.. ప్రయోగం!

కోరుకొండ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కోరుకొండ, గోకవరం జాతీయ రహదా రిపై ప్రమాదాలు నివారించేందుకు ఇనుక పీపాలు ఏర్పాటు చేశారు. కోరు కొండ మండలం కాపవరం రుచా పార్టు, మలుపు వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రయోగాత్మకంగా శనివారం సాయంత్రం ఇనుక పీపాలు అమర్చారు. నీవు మార్గి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహా కిశోర్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ పరిధిలోని కోరుకొండ, గోకవరం మండలాల పరిధిలో గల జాతీయ రహదారిపై 24 రోడ్డు మలుపులను గుర్తించామన్నారు. ఒక్కో మలుపు వద్ద నాలుగేసి పొయింట్లలో ఈ ఇనుక పీపాలు అమరుస్తామన్నారు.

తలపై బరువు కాదు.. నీ బాధ్యత!

రామమహేంద్రవరం సిటీ, జూన్13(ఆంధ్ర జ్యోతి): తలపై బరువు కాదు.. అది నీ బాధ్యత అంటూ వాహన దారులకు సీఐ క్రాస్ పీకారు. టూటౌన్ సీఐ శివగణేష్ వాహనాల తనిఖీలో ఉండగా హెల్మెట్లు ధరించకుండా వెళ్తున్న కొంత మందిని గుర్తించారు. శనివారం ముగుసు దిన్రజ్రవాహనదారులు హెల్మెట్లు లేకుండా వెళుతుండగా గమనించిన సీఐ వారిని ఆపి వారికి పైన్ విధించకుండా వారితో హెల్మెట్లు కొనుగోలు చేయించి వారి హెడ్‌కు చుట్టారు. మళ్లీ ఇప్పుడు తెలుగుదేశం సభ్యత్వాలలోని కూటమి ప్రభుత్వంలో వారికి ఇలా చేయకుండా వారి వారి ఇంటి వద్ద నాలుగేసి పొయింట్లలో ఈ ఇనుక పీపాలు